నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | సెప్టెంబర్ 09, 2023 | www.navatelangana.com

రేపు ఐటీఐలో జాబ్‌మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని శివాజీనగర్‌లో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐ.టి.ఐ)-బాలురలో 11వ తేదీనా (సోమవారం) ప్రధాన మంత్రి అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ ఏం. కోటి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఐటీఐలో వివిధ కోర్సులు పూర్తి చేసి 18 సంవత్సరాలు నిండిన వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేళాకు వెబ్ సైట్ ఎఎఎ.ఖజూజూతీవఱఅఎవంఫ్ఱఱజూ.శీతీస్త్ర.ఱఅ నందు రిజిస్టర్ చేసుకుని పదో తరగతి, ఐటీఐ సర్టిఫికేట్, తమ ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫొటోలు తీసుకుని రావాలని సూచించారు. ఇట్టి మేళాకు హైదరాబాద్ నుండి మహీంద్ర అండ్ మహీంద్ర, మేధా సర్వో డ్రైవ్, తెలంగాణ ఆర్టీసీ, బీహెచ్ఈఎల్, వరుణ్ మోటార్స్ లాంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు వచ్చి అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. వివిధ కంపెనీలలో దాదాపు 273 వరకు గల అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్: 9441784849 సంప్రదించాలని తెలిపారు.

21న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 21వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన నిర్వహించనున్నామని కావున సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రాజెక్టులు తయారు చేసుకుని తీసుకుని రావాలని జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ సూచించారు. శుక్రవారం ఆచన్ పల్లిలోని ఇందూర్ బీ.ఎడ్ కళాశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం 'ఆరోగ్యం ,సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం' అనే 5 ఉప అంశాలపై ప్రాజెక్టులు తయారుచేసి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాజెక్టు రిపోర్టుతో పాటు లాగ్ బుక్, 4 చార్టులను గైడ్ టీచర్ తీసుకుని రావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ నాగనాథ్, ఇందూర్ విద్యా సంస్థల అధినేత కొడాలి కిషోర్, ఆర్పీలు గగన్ కుమార్, ముద్దుగుమ్మ గోపాలకృష్ణ ,ప్రిన్సిపల్ థామసయ్య పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో రసవత్తరం

- సంక్షేమ పథకాలనే నమ్ముకున్న ఎమ్మెల్యే జాజాల
- కాంగ్రెస్‌లో సుభాశ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు పోటాపోటీ
- కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే ఏనుగు?
- బీజేపీలో ఎవరిదారి వారిదే

నవతెలంగాణ-రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తంగా మారే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జాజాల సురేందర్.. సంక్షేమ పథకాలను నమ్ముకోగా.. కాంగ్రెస్‌లో పోటీపై పోటాపోటీ నెలకొంది. ఇప్పటికే వడ్డేపల్లి సుభాశ్‌రెడ్డితో పాటు మదన్‌మోహన్‌రావు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. అయితే వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం నెలకొంది. ఒకవేళ ఆయన కూడా కాంగ్రెస్ గూటికి చేరితే త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది. బీజేపీ నుంచి ఎవరికి వారే యమున తీరు అన్న చందంగా మారింది. దీంతో పాటు టీజేఎస్ నుంచి విద్యార్థి ఉద్యమ నాయకుడు నిజ్జన రమేశ్ బరిలో నిలవనున్నారు.

ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గంగా 1962లో ఏర్పడింది. కాంగ్రెస్ అభ్యర్థి టిఎన్ సదాలక్ష్మి మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. టిడిపికి కంచుకోటగా ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గం వరుసగా 1989, 1994, 1999లో టిడిపి తరపున నేరెళ్ల ఆంజనేయులు ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా పనిచేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఏనుగు రవీందర్ రెడ్డి టీఆర్ఎస్ తరపున 4 సార్లు గెలుపొందగా, 2018లో ఏనుగు రవీందర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జాజాల సురేందర్ 35,148 భారీ మెజార్టీతో గెలుపొందారు. అనంతరం ఆదిలోనే కాంగ్రెస్ పార్టీని వీడి కారు ఎక్కారు. బీఆర్ఎస్ లోకి సురేందర్ వెళ్ళగానే, రవీందర్ రెడ్డి బిజెపిలో చేరారు.

ఈసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 102 గ్రామాలు, 35 గిరిజన తండాల పరిధిలో 2 లక్షల 14 వేల 15 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 1 లక్ష 3 వేల 166 మంది ఉండగా, ఒక 1లక్ష 10 వేల 864 మంది





మహిళా ఓటర్లు ఉన్నారు. 65 శాతం బీసీలు, 15 శాతం ఎస్టీలు, 10 శాతం ఎస్సీలు, 10 శాతం ఇతరులు ఉన్నారు. ఈ సంవత్సరం జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నుండి అధికార పార్టీ అభ్యర్థిగా జాజాల సురేందర్ బరిలో ఉండగా, సంక్షేమ పథకాలు, బి ఆర్ ఎస్ చేసిన అభివృద్ధితోపాటు, పక్కన గల కామారెడ్డి నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో గెలుపుపై ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుభాష్ రెడ్డి, మదన్మోహన్ రావు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. గత ఎన్నికల్లో మదన్ మోహన్ రావు జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి అతి తక్కువ ఓట్ల వ్యత్యాసంతో ఓడిపోయారు. అయితే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నుండి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి, పార్టీ ఆది నాయకుల మద్దతుతో బి ఫాం తెచ్చుకుంటామని సన్నిహిత వర్గాలు చెప్తున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డికి గత ఎన్నికల్లో టికెట్ కేటాయించి, అధిష్టానం వాపస్ తీసుకొని షబ్బీర్ అలీ ఆశీస్సులతో జాజాల సురేందర్‌కు కేటాయించారు. గతంలోనే అన్యాయం జరిగిందని, నియోజకవర్గంలో పేదల కోసం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆరోగ్య శిబిరాలు, ఉచిత బస్సు సౌకర్యాలతో పాటు ప్రజాసేవ చేస్తున్నానని టికెట్ ఈసారి తనకే వస్తుందని సన్నిహితుల వద్ద చెప్తూ ఏకంగా ప్రచార రథాలను ప్రారంభించడం చర్చనీయాశంగా మారింది.

కాంగ్రెస్‌లోకి ఏనుగు రవీందర్‌రెడ్డి..?

ఏనుగు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ చేరుతారని, సెప్టెంబర్ 17న కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ సమక్షంలో రవీందర్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకవేళ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ లోకి వస్తే, ముగ్గురిలో ఎవరికి టికెట్ దక్కుతుందోనని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ఒకవేళ అధిష్టానం ముగ్గురిని బుజ్జగించి, ఒకటి చేస్తే మాత్రం కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. బిజెపిలో గతంలో పోటీచేసిన బాణాల లక్ష్మారెడ్డి, పైళ్ళ కృష్ణారెడ్డి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతు న్నారు. కానీ నియోజకవర్గంలో అభ్యర్థిగా నిలదొక్కుకోవడానికి విఫలమవుతున్నారు.



జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్తనమూనాల సేకరణ..



మురుగు కాలువల్లో స్ప్రే

నవతెలంగాణ ఎఫెక్ట్

రక్తనమూనాలు సేకరణ

- గ్రామాల్లో పారిశుధ్య పనులు
- నవతెలంగాణ కథనానికి అధికారుల స్పందన

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్న తీరుపై 'డెంగ్యూ పంజా' శీర్షికతో నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి వైద్య, పంచాయతీ అధికారులు స్పందించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో బిచ్కుంద మండల కేంద్రంలో గోపనపల్లి గ్రామంలో జిల్లా మలేరియా అధికారి రాజు ఆధ్వర్యంలో ఏడు బృందాలు ఇంటింటికి తిరుగుతూ జ్వరపీడుతులను గుర్తించి వారి రక్త నమూనాలు సేకరించారు. దీంతో పాటు యాంటీ లార్వెల్ సర్వే నిర్వహించి వర్షాలు పడుతున్న సందర్భంగా సర్వే నిర్వహించి జ్వరాలు బారిన పడ్డ వారి రక్తనమానాలు సేకరించారు. డెంగ్యూ బారిన పడిన బాధితుల ఇంటి పరిసరాల్లో చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరగకుండా స్ప్రే చేశారు. జిల్లా మలేరియా అధికారి రాజు మాట్లాడుతూ ఫ్రై డే డ్రై డే ను విది గా పాటించాలని సూచించారు. నివారణలో భాగంగా దోమతెరలు, ఫ్యాన్లు, దోమ కాయల్‌లు వాడాలని పరిసారలను శుభ్రంగా ఉంచుకొవలని, వ్యక్తి గత పరి శుభ్రథ పాటించలని సూచించారు. ముఖ్యంగా నిటి నిల్వలనులేకుండా చూడాలని పరిసరాలలో, నిటి నిల్వలలో ఆయిల్ బల్స్‌ని వేయడం వలన నిటి పైన తేలే లార్వాలు ఆక్సిజన్ అందక అక్కడికక్కడే మరణిస్తాయని తెలిపారు. పాత టైర్ల, పాత కులర్లు, పగిలిన వస్తువులు, రోల్లు వంటి వాటిలలో నీరు నిల్వ లేకుండా చూడలని సూచించారు.

బిచ్కుందలో 158 ఇండ్లను సందర్శించామని, అదే విధంగా గోపపల్లిలో 58 ఇండ్లల్లో సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారి నుండి రక్తనమూనాలు సేకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యురాలు తోటమమత, సీహెచ్వో మారుతీ, ఆరోగ్య బోధకులు దస్థిరాం, సుధాకర్, అరొగ్య సిబ్బంది మోహన్ గౌడ్, గంగమణీ, బాలాబాయి, ఫ్లొరెన్స్, గౌతమి, జయశ్రీ శైలజ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.



మురుగు ఉన్న స్థలాన్ని పరిశుభ్రం చేసి బ్లీచింగ్‌పౌడర్ చల్లుతున్న సిబ్బంది

ఆర్ఎంపీ వైద్యం.. రెండు నెలల శిశువు మృతి

నవతెలంగాణ-పిట్లం

రెండు నెలల శిశువు అనారోగ్యానికి గురికావడంతో స్థానిక ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదిస్తే.. వైద్యం వికటించి మృతిచెందాడని కుటుంబీకులు ఆవేదనవ్యక్తం చేశారు. ఈ ఘటన మండలంలోని తిమ్మానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మా నగర్ గ్రామానికి చెందిన కొక్కొండ అనిత తన రెండు నెలల కుమారుడు అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని శ్రీ భవాని ఆస్పత్రి ప్రథమ చికిత్స కేంద్రానికి తీసుకువచ్చారు. ఆర్.ఎం.పి డాక్టర్ రాజు పసి బాబుకు వైద్యం నిర్వహించారు. అంతలోనే పసి బాబు మృతి చెందాడని కుటుంబీకులు రోధిస్తూ తెలిపారు. వచ్చి రాని వైద్యం చేయడంతో తమ బాబు మృతిచెందాడని ఆరోపించారు.



రోధిస్తున్న కుటుంబీకులు

గురువు లేని సమాజం గుడ్డిది



ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

సమాజంలో గురువు లేని ఏ విద్య అయినా గుడ్డిదేనని, సమాజంలో గురువుల పాత్ర మొదటి స్థానంలో ఉంటుందని ఎంపీపీ దశరథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని 23 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు, శాలువాలతో సన్మానించి, ప్రశంస పత్రం తో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, సర్పంచ్ సంజీవ్, ఎంఈఓ యోసేపు, ప్రధాన ఉపాధ్యాయులు రాజులు, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి ఆర్థికసాయం

నవతెలంగాణ-సదాశివనగర్

నిరుపేద అమ్మాయి పెళ్లికి ఎమ్మెల్సీ కవిత రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన పెళ్లి కూతురి తల్లిదండ్రులు గున్నాల లక్ష్మి, నర్సింలు కల్వకుంట్ల కవిత 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ కవితకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసి కమిలి నరసింహులు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపిటిసిల పోరం అధ్యక్షులు బీరయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ అల్తాఫ్ తదితరులున్నారు.

బూర్గుల్లో వైద్య శిబిరం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బూర్గుల్‌లో శుక్రవారం ఓ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ శివాజీ రావు మాట్లాడుతూ.. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య సేవలు చేసినందుకు, వైద్య బృందానికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలు.. అధికార పార్టీ నేతలకేనా..?

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళల నిరసన
- అర్హులను డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పాలెం గ్రామంలో గురువారం మంత్రి పంపిణీ చేసిన ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ అధికార పార్టీ నేతలకేనా అంటూ పలువురు మహిళలు ఆరోపిస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చి ఆందోళన చేపట్టారు. ఇండ్లు లేని నిరుపేదల లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు పట్టాలు ఇవ్వాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే పట్టాలు పంపిణీ చేసేలా లబ్ధిదారుల ఎంపిక చేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. స్థానిక అధికార పార్టీ నేత కుటుంబానికి పట్టా పంపిణీతో పాటు ,బీసీ బందు, గహ లక్ష్మీ పథకం వర్తింప చేయడం పట్ల అధికార పార్టీ నేతల హస్తం ఏ మేరకు ఉందని ఆరోపించారు. అధికార పార్టీ నేతలకే అబివద్ధి పథకాలు పంపిణీ చేయడం సరికాదని, నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాలుగా తమకు పట్టా సర్టిఫికెట్లు అందుతాయని ఆశపడ్డ అర్హులకు ఎంపిక చేయకుండా అధికార పార్టీ నేతలను ఎంపిక చేయడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చాలీచాలని వేతనాలతో బతకలేకపోతున్నం..

- ఓ మహిళా హోంగార్డు సెల్ఫీ వీడియోతో ఆవేదన

నవతెలంగాణ-బాన్సువాడ(కంఠేశ్వర్)

'నా భర్త సాయి కుమార్ లాస్ట్ స్టేజిలో ఉన్నాడు. పట్టించుకోండి. పిల్లలను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నను. హైదరాబాద్ హెూం గార్డ్ రవీందర్ భార్య అనుభవిస్తున్న బాధను నేను అనుభవిస్తున్నను. చాలీచాలని జీతాలతో బతక లేకపోతున్నాం' అంటూ కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన మహిళా హోం గార్డు నాగమణి సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా తన భర్త హాస్పిట్‌లో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 'వ్యక్తిగత బాధలు చెప్పుకోలేక పోతున్నాం. హాస్టల్ ఖర్చులు, స్కూల్ ఫీజులు చెల్లించక ఇబ్బందులు పడుతున్నాం. అందరిలాగే మా పిల్లల్ని కూడా మంచిగా చదివించుకోవాలని అనుకుంటాం కానీ ఇప్పుడున్న పరిస్థితులలో చదివించాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న మావి విలువలు లేని బతుకులుగా మారాయి. హెూం గార్డ్ నేతలు సిఎం కెసిఆర్ దష్టికి తీసుకెళ్లండి. మేము తెలంగాణ బిడ్డలమే. హెూం గార్డులను న్యాయం చేస్తే సీఎం కేసీఆర్ ఫొటో పెట్టుకుని బతుకుతాం' అని వీడియో కోరారు.



సెల్ఫీ వీడియోలో రోధిస్తున్న మహిళా హోంగార్డు

విధులు బహిష్కరించిన హెూంగార్డులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

తమ సమస్యలు పరిష్కరం కోరుతూ జుక్కల్ నియోజకవర్గంలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు విధులను బహిష్కరించారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెూంగార్డులు తమ విధులను బహిష్కరించినట్లు తెలిపారు. దీంతో పాటు గానే హైదరాబాద్ నగరంలో రవీందర్ అనే హెూంగార్డు ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డులు సాయగౌడ్, అంజయ్య, లాలసింగ్, సంజీవ్ రెడ్డి, నాగరాజ్, రవి, పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని ఈసాయిపేట్ గ్రామానికి చెందిన పలువురు గంగపుత్ర కుటుంబీకులు మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా షబ్బీర్‌అలీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు పాక జ్ఞానేశ్వరి ఇసాయిపేట గ్రామ గంగపుత్రులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు చంద్రయ్య కోరారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న అందరిని పర్మిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండో పీఆర్సీ కమిషన్ సిఫారసు అమలు చేయాలని, ఏపీలో ఇస్తున్న విధంగా కనీస వేతనం రూ.21000 చెల్లించాలని డిమాండ్ చేశారు. జనరల్ ఫండ్ కాకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు నుండి జీతాలు ఇవ్వాలని ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు వెంకన్న, వేణు గౌడ్, మిజేందర్, విజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు ఎండగడతాం

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ నల్లమడుగు షరీఫ్ అన్నారు. ఆయనను పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపునిస్తుందన్నారు.



నియామకపత్రం అందజేత

చెరువులో పడి వ్యక్తి మృతి..?

నవతెలంగాణ-పిట్లం

చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలం లోని కారేగావ్‌తండాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కారేగావ్ తండాకు చెందిన గజిరాం (30) బుధవారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం 11 గంటలకు చిన్న కొడపుగల్ గ్రామ శివారులోని పెద్దచెరువులో నీటిపై ఓ శవం తేలియాడుతున్నట్లు సమాచారం అందడంతో కుటుంబీకులు వెళ్లి చూడగా.. గజీరామ్‌దేనని గుర్తించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా..? లేకుంటే ఆత్మహత్య చేసుకున్నాడా అని వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



గజిరాం(ఫైల్)

సోషల్ సైన్సెస్ డీన్‌గా ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి తెలంగాణ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్‌ను సోషల్ సైన్సెస్‌కు డీన్‌గా నియామకం ఉత్తర్వులను అందజేశారు. గతంలో ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతిగా, యూనివర్సిటీ హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, పని చేశారు.ప్రస్తుతం ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ అకాడమీ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.గంట చంద్రశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగం పంచుకుంటామని సామాజిక శాస్త్రంలో జరిగే మార్పులకు అనుగుణంగా పరిశోధనలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

త్రివేణి సంగమంలో జలకళ


నీటమునిగిన రాతి శివాలయం

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం జలకళతో ఉట్టిపడుతుంది. నాలుగైదు రోజులుగా ఎగువ భాగంలో వర్షాలు కురవడంతో కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం జలకళ ఉట్టిపడుతుంది. మహారాష్ట్ర గోదావరితోపాటు, మంజీరా నదులు పొంగిపొర్లతుండడంతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మత్స్యకారులకు, గోదావరికి విచ్చేసే భక్తులకు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఆదేశాలను జారీ చేసింది. పశువుల కాపరులు సైతం గోదావరి తీరాన అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గోదావరిలో పుణ్య స్థానంలో ఆచరించే భక్తులు ఘాట్లపైనే స్థానాలను ఆచరించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్, మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి-1, అంగన్వాడీ కేంద్రంలో పోషణామాసం కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. చిరుధాన్యాలలో ఉండే పోషక విలువల గురించి వివరించి, నిత్యం మనం తినే ఆహారంలో చిరుధాన్యాలు భాగం కావాలని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ భార్గవి, ఏ సి డి పి ఓ జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్లు శ్రీదేవి, వెంకటరమణమ్మ, సుర్ బిరియాల్ ఉన్నత పాఠశాల,, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, నరేందర్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి, ఎత్తొండ గ్రామాలకు శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఇ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కోటగిరి విద్యుత్ కేంద్రంలో నెలవారి మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో మధ్యాహ్నం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బారేడు పోచ్చమ్మకు బోనాలు


బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల కేంద్రంలోని బారెడు పోచమ్మ అమ్మవారికి ప్రజలు ఘనంగా బోనాల సమర్పించారు. గ్రామ సెంటర్ రామాలయం నుండి అన్ని కుల సంఘాల పెద్దల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ శాంతులతో, పాడిపంటలతో చల్లగా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులతో పాటు ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల పెద్దలు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి,ఎంపీపీ లావణ్య రాం రెడ్డిలి, వైస్ ఎంపీపీ దశా గౌడ్, ప్యాక్స్ అధ్యక్షుడు ప్యారం అశోక్, మాజీ ప్యాక్స్ అధ్యక్షుడు మద్దూరి మాధవ్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు అచ్చన్న రమేష్ రెడ్డి, సంఘ సభ్యులు కల్లూరి రాం రెడ్డి, కొత్తోల్ల సాయిరెడ్డి, మాదరపు రాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కుమ్మరి బాబు, కుమ్మరి గంగారాం, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హంసవాహినిలో ఘనంగా గురు పూజోత్సవం

ఒకరోజు గురువులుగా మారిన విద్యార్థులు


ఉపాధ్యాయునిగా పాఠాలు బోధిస్తున్న విద్యార్థి

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని హంసవాహిని పాఠశాలలో శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా గురు పూజోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు కరస్పాండెంట్ మాలవత్ మాన్సింగ్ తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలోని ఆయా తరగతులకు చెందిన విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు. ఇందులోభాగంగా 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతికి చెందిన మొహమ్మద్ రెహానా హుస్సేన్ సాంఘిక శాస్త్రన్ని బోధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం చక్రపాణి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రామకృష్ణ, నవీన్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిఎంఎఫ్ఎంఈ ద్వారా బేకరీ ప్రారంభం


బేకరీ ప్రారంభిస్తున్న డీపీఎం

నవ తెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలో ఝు చైతన్య గ్రామసంఘం పరిధిలో పిఎంఎఫ్ఎంఈ ద్వారా బేకరీని సెర్ప్ డిపిఎం మారుతి శుక్రవారం బ్యాంకు అధికారులతో కలిసి ప్రారంభించారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా ఫుడ్ ఫారెస్సెస్ యూనిట్లకు 30 నుంచి 35శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. 50 వేల నుంచి కోటి రూపాయల వరకు ఫుడ్ ప్రాసెస్ యూనిట్లకు రుణాలు బ్యాంకు వారు అందజేస్తారని తెలిపారు. సబ్సిడీని జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తారని అన్నారు. ప్రతి మహిళా సంఘం సభ్యులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిపిఎం మారుతి , బ్యాంక్ మేనేజర్, ఏపీఎం రవీందర్ రెడ్డి, రవి , గ్రామ సంఘం అధ్యక్షులు సిసి వీవోఎస్, లబ్దిదారులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో 397 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశు వైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే శుక్రవారం తెలిపారు. పశువుల యజమానులు తప్పకుండా తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువుల యజమానులు శ్యామ్ రావు, గ్రామస్థులు, వైద్యురాలు ఉమమ సహేర్ వాస్, పశువైద్య సిబ్బంది వీఎల్ఓ టి. వినీత, జేవిఓ గంగజమున, విఏ పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్, గోపాల మిత్రులు బేగ్, దిలీప్ పాల్గొన్నారు.

ఉద్యమాల గళం... కాళోజి

- నేడు ప్రజాకవి కాళోజి జయంతి
- తెలుగు భాష అస్తిత్వం కోసం శ్రమించిన కాళోజి



నవతెలంగాణ-ఆర్మూర్

అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.. ఎన్నుకుంటే వెలగ పెట్టడం కాదు.. ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు... పెట్టుకున్న టోపీ కాదు... పెట్టిన టోపీ చూడు.. అని ఎన్నికల తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం కోసం కాళోజీ నారాయణరావు రాసిన కవిత ఇది. నేడు ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కాళోజి బాల్యం, ఆయన చేసిన పోరాటాలు, గడిపిన జైలు జీవితం పై నవతెలంగాణ కథనం...

19 14 సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ కర్ణాటక లోని బీజాపూర్ జిల్లాలోని కాళోజి నారాయణరావు జన్మించారు.. తండ్రి రంగారావు, తల్లి రమాబాయి. పూర్వికులు మహారాష్ట్ర నుంచి వచ్చి తెలంగాణలో స్థిరపడ్డారు .కాళోజి రెండున్నర సంవత్సరాల అప్పుడే వాళ్ళ కుటుంబం వరంగల్ లోని మడికొండలో స్థిరపడింది. హైదరాబాదులో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. కవిగా తెలంగాణ వాదిగాను కాళోజి తన జీవితాన్ని ప్రారంభించలేదు. ప్రజలకు ఏది ఆటంకంగా ఉన్న దానిని అక్షరాలతో మాటలతో ఖండిస్తూ వచ్చారు. నైజాం ప్రభుపై తిరగబడి సమన్వయ పాలన దక్కాలి అన్నదే ఆయన ఆశయం. తెలంగాణ కోసం విద్రోహుల గుండెల్లో నిద్రించి ప్రజల మనిషి అయ్యాడు. హైదరాబాద్ విమోచన ఉద్యమంలో కాలోజీది ప్రత్యేక శైలి.. తమిళం, కన్నడం, మరాఠీలతో పాటు ఉర్దూ, అరబ్ ,పార్సి సంస్కృతం, ఆంగ్ల భాషల్లో అనర్గళంగా మాట్లాడే కాళోజి అనేక పండిత సభల్లో వక్తగా తన గళాన్ని వినిపించి ప్రజలను ఆకట్టుకునేవాడు.

తెలుగు భాష అస్తిత్వం కోసం శ్రమించిన కాళోజి...

తెలంగాణ వైతాళికుడు కాళోజి తన రచనల ద్వారా తెలుగు భాష అస్తిత్వం కోసం ఎంతో శ్రమించారు.. తెలుగు మాట్లాడే ప్రాంతంలో పుట్టి ఇతర భాషలను మాట్లాడుతూ తెలుగు రాదని చెబుతూ తెలుగు భాషను మరుగున పడేసిన వారికి కనువిప్పు కలిగించేలా కాలోజీ తన రచనలతో చైతన్యం తీసుకువచ్చారు.. తెలంగాణకు తెలుగు భాషకు ఉన్న అనుబంధాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి కృషి చేశారు..

కాళోజి జైలు జీవితం...

బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పౌర హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడి వామపక్ష ఉద్యమం రూపంలో చేసే హింసను వ్యతిరేకించారు. హింస ఏ రూపంలో ఉన్న తప్పేనని గట్టిగా చెప్పేవారు.. ఏదో ఒక పేరుతో ప్రజల ప్రాణాలు తీయడం అంగీకరించలేక పోయేవారు. స్వతంత్ర భారత దేశం పూర్తి ప్రజాస్వామికంగా మారకపోతే ఏ రాజ్యమైనా ఒకటేనంటూ ప్రజల్లో ప్రజాస్వామిక భావాలు నాటేందుకు కృషి చేశారు. 23 ఏళ్ల వయసులోనే స్టేట్ కాంగ్రెస్ పిలుపు మేరకు కాళోజి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 19 39 ఫిబ్రవరి 8 నుంచి 11 వరకు వరంగల్ సెంట్రల్ జైలులో నాలుగు రోజులు విచారణ ఖైదీగా మొదటిసారి జైలు శిక్ష అనుభవించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమం, 1947 జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొనేందుకు జైలు జీవితం గడిపారు. హైదరాబాద్ సంస్థానం విలీనం తర్వాత 1948 సెప్టెంబర్ 26న జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కాళోజి ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించారు. గ్రంథాలయ ఉద్యమం, ఆర్య సమాజ కార్యక్రమాలు, రజాకార్ల ప్రతిఘటనలు, స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహాలు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రైతాంగ పోరాటం, విశాలాంధ్ర ఉద్యమం, తొలి. మలి దశ తెలంగాణ ఉద్యమాలు, పౌర హక్కుల పోరాటాలు, ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం... ఇలా అన్ని ఉద్యమాలలో స్పందించి తన కళానికి పదును పెట్టడంతోపాటు తన గళాన్ని వినిపించారు.

అందుకున్న పురస్కారాలు...

1968 సంవత్సరంలో జీవనగీత రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ అనువాద రచన అవార్డును అందజేసి సత్కరించింది. భారత ప్రభుత్వం 1972లో బుర్గుల రామకృష్ణారావు మెమోరియల్ అవార్డు ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్మానం అందుకున్నారు. 1992లో పద్మవిభూషణ్ పురస్కారం లభించింది.. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ 1992లో లభించింది..

ఇందూరుకు కాళోజీతో అనుబంధం..

ఇందూరు భారతి తెలుగు రచయితల సమైక్య ప్రజా రచయితల సంఘం సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సదస్సులు, పాఠశాలలకు కాళోజి నారాయణరావు నిజామాబాదుకు వచ్చారు. తిలక్ గార్డెన్లో నిర్వహించిన సాహితీ సమ్మేళనంలో ఆయన వక్తగా హాజరై ప్రసంగించారు. ఇందూరు భారతి వారు 1986 లో తెలుగు అకాడమీ సౌజన్యంతో గీతా భవన్‌లో మూడు రోజులపాటు సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. కాళోజి దాశరథి, బెజవాడ గోపాలకృష్ణ, ఇంద్రకంటి శ్రీకాంత శర్మ, రంగనాయకమ్మ తదితరులు హాజరయ్యారు..

కాళోజి యాదిలో ఇందూరు సాహిత్యం..

కాళోజి నారాయణరావుకు తెలంగాణ భాష యాస కోసం ఇందూరు జిల్లాకు చెందిన పలువురు సాహితీవేత్తల కృషి ఎంతో ఉంది. జిల్లాలకు సరిహద్దులుగా ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలతో పాటు బోధన్, బిచ్కుంద జుక్కల్ మండలాల్లోని ప్రజల భాషపై మరాఠీ కన్నడ భాష పదాల ప్రభావం కనిపిస్తుంది... వా..... కారం లోపించటం ఉంటుంది. మాటల్లో వద్దన్నా అని దానికి అద్దన్న, అక్కడ... ఆడ... వడ్లు. ఆడు తెచ్చితి ..తెస్తీ ..కడియాలు.. కడేలు ..నిత్యం. నిత్తె అని అంటుంటారు. ఉమ్మడి జిల్లాలకు చెందిన రచయితలు కవులు ఎనిశెట్టి శంకర్, సిహెచ్ మధు, నాలేశ్వరం శంకరం తదితరులకు అఖిల భారత విప్లవ సాంస్కృతిక వేదికపై హైదరాబాద్‌లో పరిచయం ఏర్పడింది. 2002లో తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రతినిధిగా శంకర్ మొదటి మహాసభలను ఏర్పాటు చేశారు.

కత్తి కలంతో పోరాటం చేసిన కాలోజీ



నా ఆశ తెలంగాణ.... నా శ్వాస తెలంగాణ అని చెప్పుకుని తన మాటలలో చేతలలో ఆలోచనలు ఆవేదనలో వేష భాషలలో ప్రవర్తనలో తెలంగాణ స్వరూపాన్ని తేట తెల్లం చేసిన కవి కాళోజి నారాయణ రావు.. ప్రజల గొడవను తన గొడవగా చెప్పుకొని నిప్పు కనికల్లాంటి కవితలను నా గొడవ పేరుతో ఎనిమిది కవిత సంపుటాలుగా వెలువరించి లక్షల మెదళ్లను కదిలింప చేసిన ప్రజాకవి. నిరంకుశ రాజ్యాల మీద తన జీవితాంతం కత్తి పట్టి కలం పట్టి పోరాడారు.

దాక్టర్ అమృత లత, రచయిత్రి, విజయ్ విద్యా సంస్థల అధినేత-ఆర్మూర్

ఆయన సేవలు మరువలేనివి...



కాళోజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాషను యాసను ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉంది.. తెలంగాణ మాండలీకంతో తన రచనలతో విశ్వయాప్తం అయిన కాళోజి తెలుగు భాషకు చేసిన సేవ మరపురానిది. ఆయన స్ఫూర్తితో తెలుగు భాషను చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పాల్సిన అవసరం ఉంది.

కోకిల నాగరాజు, తెలుగు ఉపాధ్యాయుడు-మంథని

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానించిన రోటరీక్లబ్ వారు

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని విద్య హైస్కూల్లో నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు 20, ప్రైవేటు ఉపాధ్యాయులు 10 మందిని పూలమాల శాలువా సర్టిఫికెట్ జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క పాత్ర చాలా కీలకమని, విద్యార్థి యొక్క నైపుణ్యాలను విలువలను , వెలికి తీసే పాత్ర ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్, స్పాన్సర్ విద్యా ప్రవీణ్ పవార్, కార్యదర్శి తులసి కోశాధికారి లక్ష్మీనారాయణ పి.డి.జి హనుమంత్ రెడ్డి, ఏజి. శ్రీనివాస్ పద్మ మురళి, కాంతి గంగారెడ్డి పుష్కర్ రావ్, సురేష్, గోనె దామోదర్, ఆనంద్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డికి దీటుగా పోరాడే నాయకుడు వినయ్‌రెడ్డి

- వినయ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జంబి హనుమాన్ దేవాలయ ప్రాంగణం నుంచి దాదాపు 100 కార్లతో హైదరాబాద్‌లోని గాంధీభవన్లో టిపిసిసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కార్యకర్తలతో శుక్రవారం ర్యాలీగా వెళ్లారు. నియోజకవర్గానికి చెందిన బిజెపి మాజీ రాష్ట్ర నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు బిజెపి పార్టీకి చెందిన దాదాపు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వినయ్ రెడ్డిని పార్టీలోకి స్వాగతిస్తూ ప్రసంగించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి దీటుగా పోరాడే నాయకుడు వినయ్ రెడ్డి అని, అందుకే వినయ్ రెడ్డిని స్వయంగా తానే పార్టీలోకి ఆహ్వానించానని అన్నారు. అనంతరం వినయ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒకే పార్టీలని, సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుకే బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 30 వేల నుండి 40 వేల మెజారిటీ తో జీవన్ రెడ్డిని మట్టి కరిపించి ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును రేవంత్‌రెడికి బహుమతిగా ఇస్తానని అన్నారు. కార్యక్రమంలో బాల్కొండ మాజీ శాసన సభ్యులు ఈరవత్రి అనిల్, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్, జిల్లా నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి వితరణ


క్రీడాసామాగ్రి అందజేస్తున్న ఎంఈవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ అధినేత ఏనుగు దయానంద్ రెడ్డి వివిధ రకాల క్రీడా సామాగ్రిని వితరణ చేశారు. 50 జతల క్రీడ దుస్తులు, 10 వాలీబాల్స్, వాలీబాల్ నెట్ వితరణ చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య చేతులమీదుగా క్రీడా పరికరాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడా సామాగ్రిని వితరణ చేసినందుకు పాఠశాల, విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీని అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలి


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

రైతుల రుణమాఫీ కొంతమంది రైతులకే పరిమితం చేశారని, ప్రతి రైతుకు రుణమాఫీ అందాల చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు శుక్రవారం బోధన ఆర్డిఓ రాజా గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ కోసం రైతులు చెప్పులు అరిగేలా బ్యాంకుల చుట్టూ తిరిగిన తమకు రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతుల విషయంలో ఎలాంటి వివక్షత చూపకుండా ప్రతి ఒక్కరికి రుణమాఫీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పుట్టినడిపి నాగన్న, జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్, సుల్తాన్, గోపాల్, హనుమాన్లు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సైద్ధాంతికంగా ఎదుర్కొనే ధైర్యం లేక దాడులు

- ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాల దాడిని ఖండించాలి : ఎస్ఎఫ్ఐ



మాట్లాడుతున్న సాయికుమార్

నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్‌తోపాటు జిల్లా నాయకత్వంపై ఏబీవీపీ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ పట్టణంలో గల అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఎబివిపి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బోధన్ బోధన్ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలో ఈనెల 8 నుండి 10వరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశాలను విజయవంతం కాకుండా చేయడం కోసం బరితెగించిన ఎబివిపి గుండాలు ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై దాడి చేశారన్నారు. ఏబీవీపీ నాయకులకు సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ము లేక ఈ విధంగా దాడికి పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఎబివిపి నిజంగా స్టూడెంట్ ఆర్గనైజేషన్ అయితే యూనివర్సిటీలలో పెండింగ్‌లో ఉన్న ఫెలోషిప్లను, ఫీజు రియంబర్స్మెంట్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పోరాడాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఉన్న లోపాలను సరిచేసి శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని సవాల్ విసిరారు.

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి


పనులను పరిశీలిస్తున్న మంత్రి వేముల

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియతిరిగారు. క్యాంపు కార్యాలయ నిర్మాణం తుది దశకు చేరుకున్నదని, ఫినిషింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని వర్క్ ఏజన్సీని, అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనేది సీఎం ప్రధాన ఉద్దేశమన్నారు.

17న బసవేశ్వర్ విగ్రహావిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-జుక్కల్

మద్నూర్ మండలం కోడిచర్లలో బసవేశ్వర విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికలను జుక్కల్ మండలంలోని పడంపల్లిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపెద్ద సత్యప్ప, మల్లికార్జున్ మాట్లాడుతు మద్నూర్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేశారని, ఈ నెల 17వ తేదీనా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెలే హన్మంత్ షిండే, ఎంపి బిబి పాటీల్, మాజీ ఎమ్మెల్యేలు గంగారాం, ఆరుణాతారా, జగద్గురువులు తదితరులు పాల్గొననున్నట్టు తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణలో పడంపల్లి యూత్ సభ్యులు వీరభద్ర, ప్రభూ, శ్రీకాంత్, వికాస్ , వీర్శైవులు సదాకర్, శంకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

పోషకమాస వారోత్సవాలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట్, రెడ్డిపేట్ తాండ, మద్దికుంట, రామారెడ్డి, కన్నాపూర్ తండాలలో శుక్రవారం అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషక మాస వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ... బాలింతలు, కిశోర బాలలు, గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అన్న ప్రాసన, సీమంతం నిర్వహించి, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు సంజీవ్, చందర్ నాయక్, నాయకులు రాజేందర్ గౌడ్, సూపర్వైజర్లు ఉమారాణి, సుమతి, అంగన్వాడి టీచర్లు ఇందిరా, పద్మజ, బొమ్మిడి సుజాత, మూడ వెంకటలక్ష్మి, గజ్జల సుజాత, అమృత, గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణానికి అడ్డంకులు

- నాసిరకం పనులతో కొట్టుకుపోతున్న సర్వీస్‌రోడ్డు
- బస్సులు, రాకపోకలు బంద్

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు. వాహనదారులకు అనుకూలంగా ఉండేందుకు దాని పక్క నుంచి సర్వీస్ రోడ్డు వేశారు. అయితే వర్షాలు కురిసిన ప్రతిసారీ సర్వీస్ రోడ్డు కొట్టుకుపోతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ఆర్టీసీ బస్సులు రద్దవుతుండటంతో ప్రయాణాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. జుక్కల్ మండల కేంద్రం నుంచి హైవేకు వెళ్లే రోడ్డుపై జూనియర్ కాలేజీ వద్ద రూ.5 కోట్ల నిధులతో కాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులను ఈ ఏడాది మే నెలలో ప్రారంభించారు. వర్షాకాలం ముందు పనులు ప్రారంభించడంపై గతంలోనే అనేక విమర్శలు వ్యక్తమైయ్యాయి. ప్రయాణికులకు ఇదే ప్రధాన రోడ్డు కావడంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. నిర్మాణం మొదలు పెట్టినప్పుడు సైడ్‌కు సర్వీస్ రోడ్డు వేశారు. నాటి నుండి పనులు నాణ్యత లోపంతో పనులను అడ్డ గోలుగా శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందుగానే పూర్తవ్వలనే ఉద్దేశంతో హడావిడిగా పనుల చేపడుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారుల పర్యవేక్షణ వెరసి పనులు సక్రమంగా జరగడం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు.



సర్వీస్ రోడ్డుకొట్టుకుపోవడంతో పైపులు వేసి మరమ్మతులు చేపడుతున్న దృశ్యం.. రోడ్డు కొట్టుకుపోవడంతో నిలిచిన వాహనాలు

వర్షం పడితే.. రాకపోకలు బంద్

వర్షాలు కురిసిన ప్రతిసారి సర్వీస్ రోడ్డు కొట్టుకుపోతూ రోడ్ల ధ్వంసం అవుతుంది. దీంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. తాజాగా ఇటీవల కురిసిన వర్షాలతో సర్వీస్ రోడ్డు కొట్టుకుపోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. హైద్రాబాద్, బిచ్కుంద నుండి జుక్కల్ వచ్చే బస్సులు, లోకల్ బస్సుల్లో వచ్చే ప్రయాణీకులకు కష్టాలు తప్పడం లేదు. సర్వీస్ రోడ్డు కొట్టుకుపోవడంతో రోడ్డు సౌకర్యంలేక వాహనాలు, బస్సులు వెనక్కి తిప్పుకునికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో మద్నూర్, తడ్గూర్ నుంచి తిరిగి వస్తున్నారు. మరికొంత మంది బిచ్కుంద, పెద్దఎక్లార, నాగల్‌గావ్‌నుంచి జుక్కల్‌కు తిరిగి రావాల్సిన దుస్థితి నెలకొంది. సర్వీస్ రోడ్డును పటిష్టంగా.. వర్షాలకు నిలిచేలా ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. జుక్కల్ సర్పంచ్ బొంపెల్లి రాములు జీపీ అధికారులతో కలిసి పరిశీలించారు. తాత్కాలికంగా సర్వీస్ రోడ్డు వద్ద కాలువపై ఒక చెక్క ఏర్పాటు చేసి నడిచివేళ్లేలా ఏర్పాట్లు చేశారు.

ఎస్ఐగా ఎంపిక.. అభినందనీయం


కీర్తిరాజును అభినందిస్తున్న స్పీకర్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తి రాజు ఇటీవల ప్రకటించిన ఎస్సై పోటీ పరీక్షలో ఎస్సైగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బీర్కూర్ మాజీ జడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్ ఆధ్వర్యంలో బాన్సువాడ మండలంలోని పోచారం గ్రామంలో, స్పీకర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ కీర్తి రాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ ఎస్ఐగా ఎంపిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజాసేవతో తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. బాన్సువాడ పట్టణంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఏర్పాటు చేసిన పి.బి.ఆర్ కోచింగ్ సెంటర్ ద్వారా అందరి ముందు అభ్యర్థులు ఎస్సై కానిస్టేబుల్ గా ఎన్నికైయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ సన్మాన గ్రహీత కీర్తి రాజు తండ్రి నాగరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేత

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని పరమళ్ళ గ్రామానికి చెందిన కుమార్‌కు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 45 వేల రూపాయల చెక్కును ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి ఆయాగ్రామల సర్పంచుల చేతుల మీదుగా అందజేసినట్టు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్ తెలిపారు. పర్మళ్ల గ్రామానికి చెందిన కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి పాలయ్యారు. నిరుపేద కుటుంబం కోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఆర్జీ చేసుకున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును మంజూరు చేశారు. మంజూరైన చెక్కును ఎల్లారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బాధితునికి 45 వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు రవీందర్ నాయక్, జిలియా నాయక్, గంగారెడ్డి, పర్వయ్య, పెంటయ్య నాయక్, రాందాస్ ఎంపిటిసి రూప్సింగ్, తదితరులు పాల్గొన్నారు

శుభ్రత పాటించకుంటే చర్యలు

- ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సునీత


మాట్లాడుతున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సునీత

నవతెలంగాణ-భిక్కనూర్

శుభ్రత పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సునీత హెచ్చరించారు. శుక్రవారం భిక్కనూర్ పట్టణంలోని శీతల పానీయాల తయారీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల పానీయాల తయారీ కేంద్రంలో అపరిశుభ్రత, గడువు తేదీ లేని ఐస్ క్రీమ్, నాణ్యతలేని శీతల పానీయాల తయారీ పదార్థాలను పరిశీలించి కేసు నమోదు చేసి జరిమానా విధించారు. లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, తయారీ కేంద్రంలో శుభ్రత పాటించాలని, నాణ్యమైన శీతల పానీయాల తయారీ పదార్థాలను వాడాలని నిర్వాహకులకు హెచ్చరించారు. మరోసారి పునరావృతం జరిగితే తయారీ కేంద్రాన్ని పూర్తిగా సీజ్ చేస్తామని స్పష్టంచేశారు. అలాగే పాల కేంద్రంలోని పాల ప్యాకెట్లను పరిశీలించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు. కల్తీ పాలు అని నిర్ధారణ అయితే కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


ఉపాధ్యాయుడు ఆంజనేయులను సన్మానిస్తున్న ఉపసర్పంచ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆంజనేయులు కామారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తోటి ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న వినయ్ కుమార్‌ను కూడా మర్యాదపూర్వకంగా శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠశాలకు ఆంజనేయులు అందజేస్తున్న సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా గ్రామపంచాయతీ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, కారోబార్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య, వాటర్మెన్ నతానియల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు


బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు సుమారు 100 మంది ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సురేందర్ చేస్తున్న అభివృద్ధి చూసి బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ ముదిరాజుల అందరికీ అండగా ఉంటానని ఎలాంటి అవసరం ఉన్న తనిని కలవాలని అనునిత్యం ప్రజల్లో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డి రాజులు ముదిరాజ్ ,రోడ్డోళ్ళ గంగాధర్ ముదిరాజ్, బద్దులు నడిపి గంగారం, కాయతి సంగయ్య, దండబోయిన కిష్టయ్య, దండబోయిన ఆంజనేయులు ముదిరాజ్, బత్తుల చిన్న సాయిలు, ఎల్లారం సాయిలు, దండబోయిన సంగయ్య, కాయతి సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-నసురుల్లాబాద్

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బీర్కూర్ మండలంలోని చించోలి గ్రామంలో గడపగడపనకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగిస్తున్నా యని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే 500 కే గ్యాస్ సిలెండర్ అందజేస్తామని, రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తామని, వృద్ధాప్య పెన్షన్ రూ.4000 అందజేయనున్నట్టు తెలిపారు. రాన్నున ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు హన్మాండ్లు, బీర్కూర్ మండల అధ్యక్షులు శంకర్, తోట ప్రభాకర్ గ్రామా అధ్యక్షులు బొంబాయి గంగారాం , కుమార్ , మహమ్మద్‌ఉప సర్పంచ్ ప్రభాకర్ , పర్వారెడ్డి , సతీష్ గౌడ్ ,హన్మాండ్లు ,రఫీ ,పాపయ ,సుభాష్ ,గంగారాం ,రాములు ,మైత్రి గంగారాం , మైత్రి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలకు జన ఆరోగ్య సమితి

- జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష

నవతెలంగాణ-లింగంపేట్

జన ఆరోగ్య సమితి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని జన ఆరోగ్య సమితి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శిరీష అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు కమిటీ పర్యేక్షిస్తుందని కమిటీ ద్వారా మండల స్థాయి వైద్యాధికారులకు సమాచారం అందుతుందన్నారు.



లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో 11 వైద్య ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో జన ఆరోగ్య సమితి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కమిటీలు బాధ్యతగా పనిచేసి గ్రామంలో మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఆరోగ్య సేవలు అందించేలా చర్చ జరిపి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎండిహెచ్వో శోభారాణి, సర్పంచ్ బొల్లు లావణ్య ఎంపీపీ గరీబ్ నిషా నహీం మండల వైద్యాధికారి హిమబిందు వైద్య సిబ్బంది యాదగిరి, రమేష్, సుభాష్, ప్రదీప్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజయ్య, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు అదుపులో ఉన్నచోటే అభివృద్ధి

- శాంతియుత వాతావరణంలో పండగలు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/భిక్కనూర్

పండుగలు శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని తహసీల్దార్ దశరథ్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన శాంతియుత సమావేశానికి మండలంలోని పలు గ్రామాల యువకులు మత పెద్దలు సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తహసీల్దార్ దశరథ్ మాట్లాడుతూ మతసామరస్య సహోదర భావంతో పండగలు జరుపుకోవాలని రానున్న రోజుల్లో వినాయక చవితి. మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నచోట అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఏదైన చిన్న సంఘటనలు జరిగితే వాటికి రాజకీయ నాయకులు ముడి పెట్టొద్దని కోరారు. ఎస్సై కోనారెడ్డి మాట్లాడుతూ సమావేశాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని గణేష్ మండపాల సమాచారం పోలీస్ అధికారులకు దృష్టికి తప్పకుండా తీసుకురావాలని దీని ద్వారా గణేష్ మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తిరుమలరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జాఫర్ల ,ప్రమాద భద్రత అధికారి సౌరబ్ ప్రతాప్,పోలీస్ సిబ్బంది రమేష్, రవీందర్,హిందూ మత పెద్దలు,ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ కోనారెడ్డి

భిక్కనూర్: శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడకుండా గణపతి పండుగ ఉత్సవాలు నిర్వహించుకోవాలని భిక్నూర్ ఎస్సై సాయి కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో శాంతి కమిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మండల ప్రజలు స్నేహభావంతో పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ వేణు, డిసిసిబి డైరెక్టర్ సిద్దరాములు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూర్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ సాయికుమార్

నసురుల్లాబాద్ : మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ తిరుపతి అన్నారు. నసురుల్లాబాద్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్కి గ్రామ చావిడిలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే విగ్రహాల వివరాలను పోలీసులకు తెలుపాలన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు క్రమ పద్ధతిలో ఉత్సవ వాహనాలు ఉండాలని సాయంత్రం వరకు కార్యక్రమం ముగించాలని సూచించారు. చుట్టూ పక్కల వారికి ఇబ్బంది లేకుండా ఉత్సవాలు వైభవంగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రావు, గ్రామ సర్పంచ్ శ్యామల శ్రీనివాస్, ఎంపిటిసి డాక్టర్ నారాయణ, ఉప సర్పంచ్ ఖదీర్, నాయకులు మహేష్ పటేల్, తదితరులు హాజరయ్యారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లు వితరణ


టార్పాలిన్ కవర్లు అందజేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్న 12 బాధిత కుటుంబాలకు ఇంటిపై కప్పడానికి టార్పలిన్ కవర్లు, వంట సామాగ్రి, దుప్పట్లు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ చైర్మన్ రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నర్సింలు, గ్రామ సర్పంచ్ స్వామి, తాసిల్దార్ శివ ప్రసాద్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయి రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం పరామర్శించారు. భవానిపేట్ గ్రామానికి చెందిన పెన్నూరి శివరాజ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా సజ్జనపల్లి బాలయ్య అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ ఆకుతోట నర్సమ్మ ప్రకాష్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్ధారెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటీ రమేష్ ఎంపీటీసీ ఆకుల సురేందర్ సర్పంచులు కల్లు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆర్మూర్

మండల కాంగ్రెస్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ అధికార ప్రతినిధి మారచంద్ర మోహన్ హాజరై మాట్లాడుతూ నూతన కమిటీ కాంగ్రెస్ విజయానికి ముందుండి నడిపించాలని చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దిగాం ప్రమోద్ మాట్లాడుతూ ఆర్మూర్ మండలంలో చిన్నారెడ్డి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీవన్ మండల కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు మండల ప్రెసిడెంట్ గా సురకంటి చిన్నారెడ్డి చేపూర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ అరుణ్,సాయన్న, ప్రధాన కార్యదర్శులుగా రవి, ప్రవీణ్, రాజారెడ్డి, కోశాధికారిగా అమృత రావు, 13 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఉచిత డ్రైవింగ్‌లైసెన్స్ మేళాను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ పరిధిలోని బోధన్, సాలురా ఎడపల్లి, రెంజల్, నవీపేట మండలాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత కారు డ్రైవింగ్ మేళాలో కారు నేర్చుకోవడానికి దరఖాస్తులను చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే ఎండి షకిల్ ఆమేర్ విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతకు మాత్రమే అర్హత ఉంటుందన్నారు. ఈనెల 26వ తేదీలోగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసక్తిగల యువకులు దరఖాస్తులను సమర్పించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత జిరాక్స్ పత్రాలు. పాన్ కార్డ్. సెల్ ఫోన్ సెల్ నెంబర్, డిక్లరేషన్. నోటరీ. బోనఫైడ్ పత్రాలతో పాటు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలను దరఖాస్తుకు అతికించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.

నేత్రదానంపై అవగాహన



నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ముప్కాల్

38వ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గురురాజ్ ముఖ్యఅతిథిగా హాజరై నేత్రదానంపై పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. నేత్రదానానికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలిసేలా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన పోటీలు చేపట్టారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ గురురాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ జి.వినోద, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీసీ ఉద్యోగ సంఘం కార్యవర్గాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ఏర్పాటుచేశారు. బీసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులుగ కరిపే రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్ శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కరిపె రవిందర్ మాట్లాడారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లను వెంటనే కల్పించాలని కోరారు. బీసీ ఉద్యోగులందరిని సంఘటితం చేసి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అభినందించారు. కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు బుస్స ఆంజనేయులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలతో ఈ ప్రాంత విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

నవతెలంగాణ-నిజామాబాద్

మారుమూల ప్రాంతం సిరికొండ అని, ఈ ప్రాంత విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని ఆలోచనతో సిరికొండ మండలానికి ఐటిఐ కళాశాల మంజూరు చేయించానని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్,రురల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సిరికొండ మండలానికి ఐటిఐ కళాశాల మంజూరు చేసినందుకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిరికొండ గ్రామ కమిటీ సభ్యులు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సిరికొండ మండల కేంద్రంలో మూడు శ్మశాన వాటికలకు నిధులు మంజూరు చేశానని తెలిపారు. కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్, మాజీ ఎంపీపీ మంజుల , సిరికొండ గ్రామ కమిటీ చైర్మన్ బాడల సంతోష్, వైస్ చైర్మన్ ఆకు గంగారం, అల్లిపురం లింగం, సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగాల కుదిరింపు చర్యల్లో భాగమే

రైల్వే గేటు మూసివేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్తంగా రైల్వే ఉద్యోగస్తుల కుదింపు చర్యలో భాగంగానే నిజామాబాదులో గంజ్ వద్ద రైల్వే గేటు మూసేశారని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శివకుమార్ అన్నారు. రైల్వే గేటు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనలకు శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైల్వే గేటు మూసివేత వల్ల నిరుపేద రిక్షా కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక మార్గాలకు గంజ్ రోడ్ సెంటర్ పాయింట్‌గా ఉందని, రైల్వే ఉద్యోగుల కుదింపు చర్యలో భాగమే దేశ వ్యాప్తంగా చాలా చోట్ల రైల్వే గేట్లను మూసివేస్తున్నరాని అన్నారు. కార్మిక, రైతుల అవసరాల రిత్యా గెట్ తెరవాలని లేనిచో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాయిన్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనకు మద్దతు తెలిపినవారిలోఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మల్లేష్, గంగాధర్, సాయిలు, వీరయ్య, రమేష్, విజయ్, రైల్వే పరిరక్షణ సమితి అధ్యక్షులు కోనేరు సాయి కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బూత్‌స్థాయి కమిటీలు ఏర్పాటు



ఏర్పాటైన బూత్‌స్థాయి కమిటీ

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని పోతంగల్, హన్మన్ పారం, గాంధీనగర్, సిర్నాపల్లి గ్రామలలో బీఆర్ఎస్ పార్టి బూత్ స్థాయి కమిటీలను శుక్రవారం ఏర్పాటు చేశారు. పార్టి చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తెలియజేసేలా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ మోహన్,నర్సింగ్ రావు, సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,వైస్ చైర్మన్ బాబర్, బుచ్చన్న, డైరెక్టర్ విజయ్,మానికేశ్వర్ రావు, సంజీవ్ రావు, రాజు తదితరులు పాల్గోన్నారు.

ఓటరు నమోదు, మార్పులు-చేర్పులపై అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఓటరు జాబితాలో మార్పులు - చేర్పులు, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవడం తదితర అంశాలపై అధికారులు వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా నేతృత్వంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఎన్నికల ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హితవు పలికారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల నమోదుకై కల్పిస్తున్న వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు కలిగిన వారు ఏవైనా మార్పులు - చేర్పులు ఉంటే సంబంధిత నిర్ణీత దరఖాస్తు ఫారం అందించి సరిచేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి



ఓటింగ్ యంత్రం గురించి వివరిస్తున్న అదనపు కలెక్టర్

ప్రయోగాత్మకంగా వివరిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్ ల పనితీరు గురించి తెలియజేస్తూ ఓటర్ల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సింహాచలం, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ అతిథి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లా కేంద్రంలోని రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. అతిథి గృహంలో నెలకొని ఉన్న వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. త్వరలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ అబ్జర్వర్లు, ఇతర ఉన్నతాధికారులు ఎన్నికల పరిశీలన నిమిత్తం హాజరయ్యే అవకాశాలు ఉన్నందున అతిథి గృహంలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్‌బీ భవనం ఆధునికీకరణ కోసం ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రాథమికంగా రూపొందించిన ప్రతిపాదనలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అవసరమైన సామాగ్రి, చేపట్టాల్సిన మరమ్మతులను గుర్తిస్తూ సమగ్రంగా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ఆహ్లాదకర వాతావరణంలో అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని, పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో సుమారు నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న నాలుగు సూట్లతో కూడిన భవన నిర్మాణం ప్రతిపాదనలు, స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ధర్నా చౌక్ వద్ద ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తొమ్మిది రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ..నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలోని యుపిహెచ్సి మరియు యుసిహెచ్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చాలా కాలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నామని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎంలో సుమారు 17 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. వీరిలో అత్యధికులకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకారం జీతభత్యాలు చెల్లించడం లేదని. గతంలో జీఓ నెం.510 ద్వారా సుమారు 10



సమ్మెలో పాల్గొన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

వేల మంది వరకు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, ఎఎన్ఎం తదితరులకు బేసిక్ ప్రకారం వేతనాలు నిర్ణయించి చెల్లిస్తున్నారని తెలిపారు. ఇందులో కొన్ని కేటగిరీలకు పర్మినెంట్ ఎంప్లాయి బేసిక్ కన్నా తక్కువ చెల్లిస్తున్నారని, మిగిలిన సుమారు 7 వేల మందికి కనీస బేసిక్ కాకుండా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. వీరందరికీ కనీస వేతనం, డీఎ, హెచ్ఎ, తదితర అలవెన్సులు నిర్ణయించి అమలు చేయాలని, పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు కాకుండా తక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. వారి కేడర్ ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖలోని పర్మినెంట్ ఉద్యోగుల యొక్క బేసిక్ అలవెన్సులు నిర్ణయించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. 510 జీఓ అమలు కాని కేడర్లకు కూడా బేసిక్, డిఎ, హెచ్ఐ తదితరాలు కలిపి గ్రాస్ శాలరీ హెచ్ఆర్ పాలసీని రూపొందించాలని తెలిపారు. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు షాదుల్లా, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ, రమేష్, రవి గౌడ్, గంగాధర్, వెంకటేష్, లక్ష్మణ్, వందన, నవత, సంతోష్, ఆనంద్, శ్యామ్, సత్యనారాయణ హుస్సేన్ మానస తదితరులు పాల్గొన్నారు.

దొంగఓట్ల ఏరివేతలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

దొంగ కోట్ల ఏరివేతలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు. జిల్లాలో జరుగుతున్న దొంగ ఓట్ల నమోదుపై మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు తాహేర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక దొరలాగా పరిపాలన చేస్తూ తమ తప్పులు ప్రజలు గుర్తించి ఎక్కడ ఓట్లు వెయ్యరో అని దొంగ ఓట్లను సృష్టించే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో పలుచోట్ల అధికార పార్టీ నాయకులు, అధికారులు అధికార దుర్వినియోగంతో దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ౨ బోధన్ నియోజకవర్గంలోని శక్కర్ నగర్ కు సంబంధించిన 87వ బూత్ లో ఇప్పటివరకు 800 ఓటర్లు ఉంటే ఇప్పుడు కొత్తగా ఆన్లైన్‌లో 782 కొత్త అప్లికేషన్లు



మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

వచ్చాయని, కానీ వ్యక్తిగతంగా అధికారులకు మాత్రం ఒక్క అప్లికేషన్ కూడా రాలేదని, కేవలం ఆన్లైన్లోనే 782 కొత్త ఓటర్లు ఎక్కడి నుంచి అప్లికేషన్ చేసుకున్నారో అధికారులు చెప్పాలని అన్నారు. అదేవిధంగా వారు కొత్తగా శక్కర్ నగర్ కు వచ్చి ఎక్కడ ఉంటున్నారో అధికారులు తెలుసుకోవాలని, దాదాపు ఆరు నెలల నుండి ఒక బూత్ ఉంటే వారికి మాత్రమే ఆ బూత్ లో ఓటు హక్కు ఇవ్వాలి, కానీ ఎన్నికల నేపథ్యంలో 782 మంది కొత్తవారు 87వ బూత్‌లో ఎక్కడ నుంచి వచ్చి ఉన్నారని అన్నారు. అంతమంది ఉండడానికి అక్కడ ఎన్ని ఇల్లులు పెరిగాయో దానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు తెలపాలని సుదర్శన్ రెడ్డి అన్నారు. 88వ బూత్‌లో 538, 95వ బూత్ లో 509, 96వ బూత్ లో 539, 97వ బూత్ లో 344, 99వ బూత్ లో 510, 100 బూత్ లో 119 కొత్త అప్లికేషన్లు ఎక్కడి నుంచి వచ్చాయో అధికారులు సమీక్ష చేయాలని, ఒకవేళ నకిలీ ఆధారాలతో ఎవరైనా కొత్త ఓట్లను సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. దీని వెనుక అధికారుల హస్తం ఉంటే రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అధికార పార్టీ నాయకులు గానీ, అవినీతి చేయాలని చూస్తున్న అధికారులు కానీ గుర్తుంచుకోవాలని అందరిపై చర్యలు తీసుకుంటామని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇన్చార్జి భూపతిరెడ్డి ,పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, పిసిసి మెంబర్ ఈసా, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ ,నగర ఎస్సి అధ్యక్షులు వినయ్, రాజేందర్, కిషన్, నూరుద్దిన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

- టీయూ పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అన్ని యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన దీక్షకు యూనివర్సిటీ పిడిఎస్‌యూ కమిటీ మద్దతు తెలిపి అధ్యపకులతో యూనివర్సిటీ మెయిన్ గెట్ ముందు అభివాదం తెలిపారు. కాంట్రాక్టు అధ్యపకులకు ఉద్యోగ భద్రత లేదని ,రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు పెంచుకున్నారని, అనేక సంక్షేమ పథకాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, యూనివర్సిటీలో పని చేసే అధ్యాపకులను పట్టించుకోకపోవడం సరైంది కాదని, సీఎం కేసీఆర్ హామీ మేరకు అన్ని యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులర్ చేయాలని, అడ్మినిస్ట్రేటివ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ యూనివర్సిటీ నాయకులు సునీల్, శివ సాయి, రవీందర్, ఆకాష్ మరియు కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. దత్త హరి, నేత, కిషన్, శ్రీనివాస్, కిరణ్, స్వామి పాల్గొన్నారు.



మద్దతు తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఏబీవీపీ మతోన్మాద గుండాల దిష్టిబొమ్మను దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఏబీవీపీ మతోన్మాద గుండాలు సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ అన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక నాందేవ్‌వాడలో ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ ఈనెల 8,9, 10 తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

సందర్భంగా నిన్న రాత్రి సంగారెడ్డి లో ఎస్ఎఫ్ఐ నాయకత్వం తోరణాలు, జెండాలు కడుతున్న సమయంలో ఏబీవీపీ గుండాలు అర్ధరాత్రి వచ్చి దాడి చేసి జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా నాయకత్వం పై తీవ్రంగా దాడి చేశారన్నారు. ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తల పగలగొట్టారన్నారు. ఏబీవీపీ గుండాలకు సైదాంతికంగా ఎదుర్కొనే దమ్ము లేక ఎస్ఎఫ్ఐ చేస్తున్నటు కార్యక్రమాలు చూసి ఓర్చుకోలేక ఎస్ఎఫ్ఐ నాయకత్వం పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దాడికి పాల్పడిన వాళ్లందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్, నగర కార్యదర్శి పి.మహేష్, నాయకులు సాయి, ప్రసాద్, బాపురావు, నవీన్,కార్తీక్ కోటేష్ రాజేష్ పాల్గొన్నారు.

బీపీ మండల్ జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



సమ్మెలో పాల్గొన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో బీపీ మండల్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ అరతి బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయ గౌడ్ బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ భాషలో ఏ రాష్ట్రాలలో కూడా బీపీ మండల్ జీవిత చరిత్ర పైన పుస్తకం విడుదల కాలేదని, ఇప్పటి వరకు ఎవరూ రాయలేదని, కానీ మొట్టమొదటిగా డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ తెలుగు అధ్యాపకుల కృషితో దేశంలో మొట్టమొదటి బీపీ మండల్ జీవిత చరిత్ర తెలుగులో రాయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన మార ప్రభు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మార ప్రభు మర్యాదపూర్వకంగా కలిసి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ మార ప్రభు ను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నిజామాబాద్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, విషజ్వరాలు అధికంగా విజృంభిస్తాయని మండల వైద్య అధికారి అరవింద్ అన్నారు.శుక్రవారం సిరికొండ ఎంపిడిఓ కార్యాలయంలో ఏ ఎన్ ఎమ్ లతో పాటు పంచాయతీ కార్యదర్శులకు సీజనల్ వ్యాధులపట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో అవగాహన కల్పించారు.వర్షాల వల్ల డయేరియా, డెంగీ జ్వరాలు, విరేచనాలు అవుతాయని అన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటి ముందర, నీటి తొట్టిలలో నీరు నిలువలేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీప్రసాద్,సిహెచ్ఓ అనంతరావ్, ఏ ఎన్ ఎమ్ లు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ -బోధన్

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతున్న పోషణ మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం భవానిపేట్, చెక్కిక్యాంప్‌లలో సూపర్ వైజర్లు గంగావేణి, సౌజన్య పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణి, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళలచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో భవానిపేట్ సర్పంచ్ కృష్ణ ప్రసాద్, ఉప సర్పంచ్ సాయిలు, అంగన్వాడీ టీచర్లు లలిత, సలీమా,రాధిక, విజయలక్ష్మి, సుజాత, శ్రీదేవి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన పోచారం

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని పాత పోతంగల్ గ్రామంలో శుక్రవారం 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం 15 లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును బాన్సువాడ శాసనసభ్యులు, సభాపతి పరిగి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు రాబోయే ఎన్నికలలో పోచారం నవతెలంగాణ-కోటగి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నిలుస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, వైస్ ఎంపీపీ బాల్ తాకిరే, విండో అధ్యక్షులు శాంతేశ్వర్ పటేల్, నాయకులు గంట్ల విటల్, మాణికప్ప తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ గారి భూమయ్య ఎంపిక

నవతెలంగాణ-రెంజల్

ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరం మురళి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ గారి భూమయ్యను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి గారి భూమయ్య మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తమ జాతి శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.



సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మెతో కార్యాలయాలకు తాళం

- తెరుచుకోని కార్యాలయం

నవతెలంగాణ-బోధన్/మోర్తాడ్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు అయిన సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఈఆర్పీలు, మెసెంజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు(పీటీఐ), కేజీబీవీ, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు గత 15 రోజుల నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సమ్మె చేపడుతున్నారు. దాంతో విద్యాశాఖలో సిబ్బంది లేక పనులు సాగడంలేదు. బోధన్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయం(ఎంఈఓ) ఉద్యోగులు లేకపోవడంతో కార్యాలయం వెలవెలబోతోంది. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పనులు చేయడానికి చివరికి ఉపాధ్యాయులతో చేయిస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో శుక్రవారం బోధన్ ఎంఈఓ కార్యాలయం, భవిత కేంద్రం తాళంతో దర్శనమిచ్చింది. ఈ విషయమై ఎంఈఓ నాగనాథ్ ను వివరణ కోరగా కార్యాలయంలో సిబ్బంది సమ్మెలో ఉండడంతో తాళం వేసుకుని పాఠశాలల కార్యక్రమాలకు, ఉపాధ్యాయ బదిలీ పనుల కోసం వెళుతున్నాని బదిలిచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె మరింత ఉధృతంగా కొనసాగే అవకాశం ఉండడంతో విద్యాశాఖలో పనులు చేసే వారు లేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని విద్యా వనల కేంద్రం గత వారం రోజులుగా తాళానికే పరిమితం అవుతుంది. తమ డిమాండ్ల నెరవేరన కోసం గత వారం రోజులుగా సిఆర్పిఎస్ సిబ్బంది సమ్మె చేయడంతో కార్యాలయం కార్యకలాపాలు కొనసాగక తాళానికి పరిమితం అయింది. విద్యా వనరుల కార్యాలయం కాస్త మూగజీవాలకు నిలయంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని అటువైపుగా వెళ్తున్న వారు ఆరోపిస్తున్నారు. విద్యా వ్యవస్థ పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నామని అంటున్నప్పటికీ విద్యారంగంలోని సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోవడంతో విద్యార్థులకు సరైన విద్యఅందడం లేదని సి ఆర్పిఎస్ సిబ్బంది ఆరోపిస్తున్నారు .



బోధన్: మూసిఉన్న మండల విద్యావనరుల కార్యాలయం


మోర్తాడ్‌లో మూసి ఉన్న కార్యాలయం

కామర్స్ విభాగానికి డీన్‌గా ప్రొఫెసర్ జి రాంబాబు నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగానికి డీన్‌గా ప్రొఫెసర్ జి రాంబాబు నియామకం అయ్యారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగం డీన్‌గా ప్రొఫెసర్ జి. రాంబాబుకు రెండు ఏళ్ల పాటు నియామకం ఉత్తర్వులను అందజేశారు. గతంలో ప్రొఫెసర్ జి.రాంబాబు కామర్స్ విభాగపతిగా పాఠ్య ప్రణాళిక చైర్మన్‌గా, ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్‌గా, అడిషనల్ కంట్రోలర్‌గా, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్, హాస్టల్‌కు వైస్ ప్రిన్సిపాల్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్‌గా, పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌కు డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. ప్రొఫెసర్ జీ రాంబాబు మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగం పంచుకుంటానని కామర్స్ విభాగంలో ప్రగతిశీల అన్వర్తిత పరిశోధనలకోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా రాంబాబు వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యాదవ సంఘ సభ్యులు


యాదవసంఘ సభ్యులకు పార్టీ కండువా వేస్తున్న మంత్రి వేముల

నవతెలంగాణ-ఏర్గట్ల

సీఎం జనరంజక పాలన, నియోజకవర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన తడపాకల్ గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధి చూసి పార్టీలో చేరిన తడపాకల్ యాదవ సంఘ సభ్యులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

నెట్ బాల్ సీనియర్ రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 6న జిల్లా స్థాయి అభ్యాస్ స్కూల్లో సీనియర్ పురుషుల నెట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. అందులో పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి పాఠశాలకు చెందిన బి. శ్రావణ్ చక్కటి ప్రతిభ కనబరిచి. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 9 నుంచి 11వరకు నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి వెళ్తాడని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఏ. దుర్గారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, శ్రీధర్, తేజు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, అర్జున్, కళాశాల, పాఠశాల బృందం శ్రావణ్ ను అభినందించారు.

కాంగ్రెస్‌లో 50 మంది చేరిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. నిజామాబాద్ నగరానికి చెందిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ నగర అధ్యక్షులు ప్రవీణ్, యూత్ అధ్యక్షులు సంతోష్, బీసీ అధ్యక్షులు రవి వారితో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు.

ఎమ్మెల్యే టిక్కెట్‌కు దరఖాస్తు

నవతెలంగాణ-సదాశివనగర్

బీజేపీ నుంచి ఎల్లారెడ్డి నియోజకవర్గం బరిలో నిలిచేందుకు తనకు టికెట్ ఇవ్వాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు మహిపాల్ యాదవ్ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

ఈటెల రాజేందర్‌ను కలసిన నాయకులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు హైదరాబాద్ లో భారతీయ జనతా పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ను మర్యాదగా పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టి అధ్యక్షుడు బాలాజీ పటేల్ మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం నుండి పార్టీ తరపున అరుణతర పోటీ చేసేందుకు దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటుగానే జుక్కల్ నియోజకవర్గంలో రానున్న నెలలో పార్టీ తరపున భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈటెల రాజేందర్‌ను ఆహ్వానించగా.. రాజేందర్ అంగీకరించినట్లు తెలిపారు.

కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

మండల కేంద్రానికి చెందిన గడ్డం బలరాం గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూగురువారం మృతిచెందాడు. దీంతో పెద్ద కొడపగల్ సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. సొసైటీలో సంఘ సభ్యులుగా ఉన్నాడని, సంఘం తరఫున ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన వెంట సర్పంచ్ తిరుమల్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/వర్ని

మండల కేంద్రంలోని సరస్వతి మోడల్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. చిన్నారులకు శ్రీకృష్ణుడి వేషాధారణ వేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి వివరిస్తూ శ్రీకృష్ణ అష్టమి వేడుకలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

వర్ని: కృష్ణాష్టమి సందర్భంగా చింతలపేట గ్రామంలో వర్ని జడ్పిటిసి హరిదాసు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గిరి గోపాల్, సింగంపల్లి గంగారం, సిహెచ్ గంగాధర్, బాలరాజ్, ఎండుగల సాయిలు,నాని బాబు, కరీం, సత్తార్, శ్రీనగర్ రాజు,మూడ్ అంబర్ సింగ్, మూడు సాయిలు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లిలో..


వర్నిలో..

వీధి కుక్కలను చంపేందుకు అనుమతించాలి

- బషీరాబాద్ సర్పంచ్ సక్కారం అశోక్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సుమారు 400కు పైగా ఉన్న వీధి కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బషీరాబాద్ సర్పంచ్ సక్కారం అశోక్ అన్నారు. తరచు కుక్కల బారిన పడుతున్న ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కుక్కలను చంపేందుకు అధికారులు అనుమతించాలని ఆయన కోరారు. కుక్కలు గ్రామంలోని ఆయా కాలనీల్లో గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై, మేకలు, గొర్రెలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కుక్కల దాడుల వల్ల ఆస్పత్రిపాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కుక్కలను చంపడానికి అనుమతించి, నిధులను కేటాయించాలని కోరారు. గ్రామాల్లో షికారీ కుక్కలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కోతుల వల్ల కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో కోతులను పట్టడానికి కూడా అనుమతులు ఇవ్వాలని అధికారులను కోరారు.


వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

ఆకుకురల్లో మెండుగా పోషకాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోషణ మాసంలో భాగంగా చిన్నారులకు, గర్భిణి బాలింత మహిళలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఆకుకూరలు పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ముర్రు తాగించాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని, ప్రతి కుటుంబం తమ పెరట్లో ఆకుకూరలను పండించుకోవాలని ఆమె సూచించారు. చిరుధాన్యాలతో చిన్నారులకు జావా (అంబలి) తయారుచేసి తినిపించారు. జొన్న పిండి రాగుల పిండిలో బెల్లం కలిపి జావా తయారుచేసి చిన్నారులకు తినిపించారు. బరువు తక్కువ గల పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజశ్రీ, ఆయా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీవో ప్రమీలరాణి

నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలోని కస్తూరిబా గంది బాలిక విద్యాలయంలో విద్యార్థినులకు నేత్రదానం ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు జిల్లా అప్తల్మిక్ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అప్తల్మిక్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నేత్రాలను దానం చేయుట కారణంగా చిరంజీవులుగా ఉంటామని తెలిపారు. నేత్రదానం ప్రాముఖ్యత గురించి విద్యార్థినిలు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మాక్లూర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యులు ప్రవీణ్ మాట్లాడుతూ డెంగ్యూ లక్షణాలను వివరించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం జ్వరం వచ్చిన వారి రక్త నమునాలను సేకరించి రక్త పరీక్షలకు పంపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిఎచ్ఓ ఆనంద్, ఏ ఎన్ ఎం రాజ్యలక్ష్మి, పాఠశాల ఇంఛార్జి ఎన్. సవిత, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేసిన అధికారులు

తూతూమంత్రంగా సదస్సు

- హాజరుకాని జీపీ కార్యదర్శులు

నవతెలంగాణ-వర్ని

మండల ప్రజాపరిషత్‌లో సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదరులతో, ఆశ వర్కర్లతో ఎంపీడీఓ బశిరోద్దీన్ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో ప్రజలకు ఆరోగ్యంపై జాగ్రత్తలు తెలుపు సదస్సు నిర్వహించారు. అయిన సదస్సుకు కొందరే కార్యదర్శులు పాల్గొని మిగత వారు హాజరుకాలేదు. అందులో ఆరోగ్య శాఖ నుంచి ఒక అధికారి రావటంతో అవగాహన సదస్సు తుతు మాత్రంగా కొనసాగిందని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాలవల్ల విష జ్వరాలు వచ్చే ఆస్కారం ఉందని, డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లో చేరిపించేలా చూడాలని వైద్యులు ఆశావర్కర్లకు తెలిపారు. ఈ సదస్సులో ప్రజాప్రతినిధులు కూడా లేకపోవడం గమనార్హం. కార్యదర్శులకు ఇప్పటికే పనుల భారం ఉందని, ఎన్నికలు సమీపించడంతో సర్పంచ్, ఎంపీపీ, ఎంపీటీసీ రాలేదేమోనని ప్రజలు అనుకుంటున్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారి

తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు ఎన్ఎస్‌యుఐ మద్దతు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులరైజేషన్ కోసం నాలుగు రోజులుగా సమ్మెలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కె.శ్రీశైలం శుక్రవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను జెఎల్, డిఎల్ పిఎల్ మాదిరిగా రెగ్యులర్ చేయాలని మనవి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతులే ఉండవు అన్న కేసీఆర్ కు ఈరోజు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్నటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కనబడట్లేదా అని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే యూనివర్సిటీలను కాపాడుకునేందుకు అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసే అంతవరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అభినయ్, రాజేందర్,రాజ్ కుమార్, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన జక్కం కార్తీక్ ను తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ నియమిక పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చొప్పరి శంకర్ మాట్లాడుతూ... కులాన్ని జాతిని ఐక్యం చేస్తూ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలను నిర్మాణం చేయడం ద్వారా ముదిరాజులను చైతన్యం చేసి అభ్యున్నతికి, పురోగతికి, సంక్షేమానికి, విద్యకి, ఉద్యోగాలకి, ఉపాధికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో పురోగతికి, కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జక్కం కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చటంలో నా బాధ్యతను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శివయ్య, మద్దెల సంతోష్, బోలా కరుణాకర్, లక్ష్మీ గారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

- గ్రామసభలో తీర్మానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో శుక్ర వారం నిర్వహించిన గ్రామసభలో పోడు భూముల గురించి చర్చించారు. రాజుల గుట్టలో వెళ్లి పంటలు వేసుకోవడానికి ప్రయత్నించిన వారిపై పెట్టిన బైండోవర్ కేసులు ఉపసంహరించి వారికి పోడు భూముల పట్టా ఇవ్వాల్సిందిగా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంబంధిత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ సాయి కృష్ణ, సునీతకు సర్పంచ్ సిద్ధార్థ, ఉపసర్పంచ్ జగదీష్ యాదవ్, మండల్ కోఆప్షన్ మెంబర్ అజీమ్ తీర్మానం కాపీ అందజేశారు. కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు నవీన్, సాయిరాం,రాజేష్, గాంధారి శ్రీనివాస్, వెంకట్ రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. . ఈ సందర్భంలో పాఠశాల కరస్పాండెంట్ అందరికీ విద్య లక్ష్యంగా యునెస్కో 1966 సంవత్సరం నుండి ఈ అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవ వేడుకలు జరుపుతున్నారని తెలిపారు. 1820వ సంవత్సరంలో 12శాతం మాత్రమే అక్షరాసులు ఉండేవారని 2016వ సంవత్సరం నాటికి 14శాతం నిరక్షరాస్యులు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. సంపద కంటే చదువు గొప్పది ఎందుకంటే సంపదను మనం కాపాడాలి చదువు మాత్రం మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధిలో ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండగులు చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు చేసుకోవాలని ఎస్సై టి. మురళి అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద గణేష్ మండపాల నిర్వాహకులతో వినాయక చవితి ఉత్సవల పై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళి , జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్ల పు శ్రీనివాస్,నాయకులు కనుగంటి నాగరాజ్, కో ఆప్షన్ సభ్యులు షమ్మీ, పోలీసులు, మండపాల నిర్వాహకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు అదేవిధంగా హెల్త్ న్యూట్రిషన్ పరిశుభ్రత గురించి వివరించామని విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యభారతి మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం నీరజ, ఫార్మసిస్ట్ స్వప్నలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రూరల్ నుండి ఇమ్మడి గోపి దరఖాస్తు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా బిజెపి నుండి టిక్కెట్ ఆశించే ఆశావహుల నుండి ఈ నెల 10వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దానిలో బాగంగానే బిజెపి ఎమ్మెల్యే బిజెపి ఎన్నికల కమిటీ కన్వీనర్ ఈటెల రాజేందర్‌కు ఆప్తమిత్రుడు దర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఉన్న ఇమ్మడి గోపి శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తును హైదరాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బిజెపి నుండి బరిలోకి దిగుతనని అధిష్టానం టిక్కెట్ కేటాయిస్తే పోటి చేసి గెలుపొందుంవనని ఆశాభావం వ్యక్తం చేశారు.